

# సుధర్మ 6

## రైతు ఉత్పత్తిదారుల సంస్థలలో
## చట్టపరమైన నిబంధనలు




apmas




6

# సుధర్మ

## రైతు ఉత్పత్తిదారుల సంస్థలలో చట్టపరమైన నిబంధనలు

పాలకవర్గ సభ్యుల అవగాహన కొరకు రూపొందించిన పుస్తకము





# సుధర్మ

## రైతు ఉత్పత్తిదారుల సంస్థలలో చట్టపరమైన నిబంధనలు

ప్రథమ ప్రచురణ – జులై 2019

వెల : రూ. 100

పున:ముద్రణ హక్కు ఏపిమాస్ కలిగి వున్నది. ఏపిమాస్ అంగీకారముతో, ఏపిమాస్ మరియు డి జి ఆర్ వి చిహ్నములతో ఈ పుస్తకమును ముద్రించుకొనవచ్చును.

ఈ పుస్తక ప్రతుల కొరకు ఏపిమాస్ ఫోన్ నంబర్‌కు ఫోన్ చెయ్యండి లేదా ఈ–మెయిల్ పంపండి.

**ప్రచురణ కర్త**

apmas

**మహిళా అభివృద్ధి సొసైటి (ఏపిమాస్)**

ప్లాట్ నెం.11 & 12, హుడా కాలని, తానీషా నగర్,
మణికొండ, హైదరాబాదు-500089, తెలంగాణ, ఇండియా
ఫోన్ నెం. 08413-403118 / 403120
e-mail - info@apmas.org. Website - www.apmas.org

# తొలి పలుకులు

**భా**రతదేశంలో రైతులు ఎన్నో సవాళ్ళను ఎదుర్కొంటున్నప్పటికి, గత దశాబ్ద కాలంలో వ్యవసాయ రంగంలో గణనీయమైన ప్రగతి కనిపిస్తున్నది. రైతులను సంఘటితపరచి, రైతుల శ్రేయస్సుకు రైతు ఉత్పత్తిదారుల సంస్థలు (ఎఫ్.పి.ఓలు) ఏర్పాటు చేయడం అనేది విధాన నిర్ణేతలకు, ప్రోత్సాహకులకు అత్యంత ఆమోదయోగ్యమైన సంస్థాగత ప్రక్రియగా రూపొందింది. భారతదేశంలో వచ్చే ఐదేళ్ళలో రైతు ఆదాయాన్ని రెట్టింపు చేయడానికి అనుసరించవలసిన తిరుగులేని వ్యూహం ఎఫ్ పి ఓ! దేశంలో ఇప్పటికే వివిధ సంస్థల ద్వారా దాదాపు 5000 ఎఫ్ పి ఓలు ఏర్పాటయ్యాయి, ఇంకా ఎన్నో ఏర్పాటు కానున్నాయి. తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణాలలో రైతులు దాదాపు 700 ఎఫ్ పి ఓలు ఏర్పాటు చేసుకున్నారు.

అయితే, ఎఫ్ పి ఓ ఉద్యమం ఇప్పటికీ ప్రారంభ దశను దాటలేదు. కారణం ఏమిటంటే, ఎఫ్ పి ఓల పాలకవర్గమునకు చాలా తక్కువ శిక్షణ అందటమే. ఫలితంగా వారు తమ ఎఫ్ పి ఓ ఆశయం (విజన్), వ్యాపార దృక్పథం, సామర్ధ్యాల విషయంలో తమ ప్రోత్సాహక సంస్థలపైనే ఆధారపడవలసి వస్తున్నది. మంచి శిక్షణ పొంది, అంకిత భావంతో, దృఢంగా వ్యవహరించే కార్యనిర్వాహక అధికారులు లేని లోటు ఎఫ్.పి.ఓలలో కనిపిస్తున్నది. ఎఫ్ పి ఓలు ఇంకా సుపరిపాలన, వ్యాపార నిర్వహణ, సమర్ధమైన వ్యవస్థలు, నిధుల అందుబాటు, మార్కెట్ సౌకర్యం, ప్రభుత్వ పథకాల వర్తింపు వంటి అనేక ఇతర సవాళ్ళను కూడా ఎదుర్కోవలసి వస్తున్నది. వ్యవసాయ విలువ గొలుసు మరింత మెరుగుపడేలా తగినంతగా ప్రభావితం చేయగల సామర్ధ్యం ఎఫ్ పి ఓలకు ఇంకా సుదూరంగానే వున్నది.

ఎఫ్ పి ఓలు తమ సభ్యుల కోసం పని చెయ్యాలి. సభ్యులైన రైతులకు అవసరమైన ముఖ్య సేవలను అందించి, వ్యవసాయం ద్వారా రైతుల ఆదాయాన్ని పెంచడం, అంతేకాక ఎఫ్ పి ఓలు వ్యాపార సంస్థలుగా ఎదిగి విజయవంతంగా మనుగడ సాగించాలంటే, ఎఫ్ పి ఓల పాలకవర్గము వారి సంస్థలను సమర్ధంగా నిర్వహించగలిగే శక్తి సామర్ధ్యాలను కలిగి వుండటం చాలా ముఖ్యము. ఎఫ్ పి ఓల పాలకవర్గానికి, సిబ్బందికి, సభ్యులకు కూడా నిరంతరం శిక్షణ సమకూర్చడం, మార్గదర్శనం చేయడం ఏపిమాస్‌కు అత్యంత ప్రాధాన్యాంశం. ఏపిమాస్ తన ఇంక్యుబేషన్ సెంటరు ద్వారా అనేక ఎఫ్ పి ఓల ఏర్పాటును స్వయంగా ప్రోత్సహించడంతో పాటు, ఇతర ప్రోత్సాహక సంస్థలు ఏర్పాటు చేసిన ఎఫ్ పి ఓలు వ్యవసాయిక విలువ గొలుసు మెరుగుదలకు తగిన చర్యలు తీసుకునే విధంగా మార్గదర్శకత్వం వహిస్తున్నది.

స్వయం నియంత్రణ ఉద్యమములో భాగముగా స్వయం సహాయక సంఘాలకు మరియు సమాఖ్యలకు తమంతట తామే నేర్చుకొనుటకు కరదీపికలను ఏపిమాస్ రూపొందించింది. ఈ కరదీపికలు రూపొందించటములో,

శిక్షణలో అపారమైన అనుభవం కలిగిన శ్రీ మధుమూర్తి, శ్రీమతి రామలక్ష్మి నాయకత్వంలో ఏపిమాస్ బృందం, రిసోర్స్ సంస్థలు, భాగస్వామ్య స్వచ్ఛంద సంస్థలు, శిక్షణా సంస్థలు, రైతు ఉత్పత్తిదారుల సంస్థల ప్రతినిధుల సహకారంతో ఎఫ్ పి ఓల పాలకవర్గ సభ్యుల కోసం సులువుగా అవగాహన పొందగలిగే పుస్తక మాలికలను తయారుచేసింది. ఇవి : ఎఫ్ పి ఓ ఆవశ్యకత, ప్రాముఖ్యం, సంస్థాగత స్వరూపం మరియు రూపకల్పన, సభ్యత్వం, నాయకత్వం, పాలన, యాజమాన్యం, చట్టబద్ధత, వ్యాపార ప్రణాళిక, ఉత్పాదకత పెంపుదల, సామూహిక మార్కెటింగ్ (పెట్టుబడులు, ఉత్పత్తులు), వ్యవసాయ సేవల కేంద్రం నిర్వహణ, ఖాతాల నిర్వహణ, ఆర్థిక నిర్వహణ అనే అంశాలకు సంబంధించినవి.

ఎఫ్ పి ఓ అనేది శాశ్వతంగా కొనసాగే స్వయం నిర్ణయాధికారం గల ప్రజాస్వామ్య సంస్థ. ఎఫ్ పి ఓ పాలకవర్గమునకు, పదాధికారులకు నిర్ణీత కాల వ్యవధిలో ఎన్నికలు జరుగుతాయి, పాలకవర్గ సభ్యులు మారుతూ ఉంటారు. అందువల్ల ఎఫ్ పి ఓ పాలకవర్గ సభ్యులకు సామర్ధ్యాల పెంపుదల అవసరము ఎప్పుడూ ఉంటుంది. ఎఫ్ పి ఓలు సమర్ధ నిర్వహణతో తమ సభ్యులకు సేవలు అందించడానికి ఈ పుస్తక మాలిక ఎంతగానో ఉపయోగపడుతుందన్నదని మా గట్టి నమ్మకం. ఈ పుస్తక మాలిక ద్వారా ఎఫ్ పి ఓ పాలకవర్గ సభ్యులు తమ అవగాహనను పెంపొందించుకునేలా ఎఫ్ పి ఓల ప్రోత్సాహక సంస్థలు వారికి తగిన తోడ్పాటు అందించాలి. ఎఫ్ పి ఓలు స్వయం నిర్వహణతో, సమర్ధంగా పని చేసే వ్యాపార సంస్థలుగా ఎదిగే విధంగా వాటికి తగిన మార్గదర్శకత్వం వహించడం కోసం ఎఫ్ పి ఓల ప్రోత్సాహక సంస్థలు, ఇతర భాగస్వాములు కూడా ఈ పుస్తక మాలికను ఉపయోగించుకోవచ్చు. ఈ పుస్తక మాలికను తెలుగులో, ఆంగ్లంలో తీసుకువచ్చే బాధ్యతను ఏపిమాస్ చేపట్టింది. అవసరానికి అనుగుణంగా ఈ పుస్తక మాలికను ఇతర భారతీయ భాషలలోకి తగిన రీతిలో అనువదించే బాధ్యతను రిసోర్స్ సంస్థలు, రాష్ట్ర ప్రభుత్వాలు, నాబార్డ్, శిక్షణా సంస్థలు వహించవలసి ఉంటుంది. అటువంటి ఏ ప్రయత్నానికైనా ఏపిమాస్ తప్పక తన తోడ్పాటును అందిస్తుంది. ప్రతిస్పందనల కోసం నిరీక్షిస్తుంటాము.

అభినందనలతో

**సి ఎస్ రెడ్డి**

వ్యవస్థాపకులు మరిము ముఖ్య కార్యనిర్వహణాధికారి

ఏపిమాస్

# విషయసూచిక


| | | |
|---|---|---|
| ఈ పుస్తకం గురించి | .... | 6 |
| పదకోశం | .... | 8 |
| పూర్వ పరీక్ష | .... | 10 |
| 1. ఎఫ్.పి.ఓ కు చట్టపరమైన నిబంధనలు– అవసరం మరియు ప్రయోజనం | .... | 11 |
| 2. ఎఫ్.పి.ఓ నమోదు, చట్ట పరిధిలో నిబంధనలు | .... | 14 |
| 3. ఎఫ్.పి.ఓలకు కావలసిన లైసెన్సులు మరియు పర్మిట్లు | .... | 20 |
| ముగింపు పరీక్ష | .... | 29 |

# ఈ పుస్తకం గురించి

**పాలకవర్గ సభ్యుల అవగాహన పుస్తకముల మాలిక**

1. జాగృతి – రైతు ఉత్పత్తిదారుల సంస్థల పరిచయం మరియు ఆవశ్యకత
2. పరికల్పన – రైతు ఉత్పత్తిదారుల సంస్థల సంస్థాగత స్వరూపం మరియు రూపకల్పన
3. వినిమయ – రైతు ఉత్పత్తిదారుల సంస్థలో సభ్యత్వం
4. ప్రేరణ – రైతు ఉత్పత్తిదారుల సంస్థలో పరిపాలన
5. సమర్ధన – రైతు ఉత్పత్తిదారుల సంస్థల నిర్వహణ
6. **సుధర్మ - రైతు ఉత్పత్తిదారుల సంస్థలలో చట్టపరమైన నిబంధనలు**
7. వ్యాపార ప్రణాళిక
8. అకౌంటింగ్ మరియు ఆర్థిక వనరుల నిర్వహణ
9. పంట గొలుసు నిర్వహణ సరఫరా
10. మార్కెటింగ్
11. వ్యవసాయ ఉత్పాదకత పెంపుదల సేవలు
12. నాయకత్వం

## ఈ పుస్తకము గురించి

ఎఫ్.పి.ఓ.పాలకవర్గసభ్యులు సొంతముగా నేర్చు కొనే పుస్తకములో చట్టపరమైన నిబంధనలు ఆరవది. చట్టపరమైన కట్టుబాట్లు పాటించడం, పాలకవర్గ సభ్యుల విధులలో చాలా ముఖ్య మైనది. పాలకవర్గ సభ్యులను ఈ విధికి సమాయత్తం చేయుడానికి ఈ పుస్తకం రూపకల్పన చేయడం జరిగింది.

## ఈ పుస్తకం ఉద్దేశ్యము

ఎఫ్.పి.ఓ.పాలకవర్గ సభ్యులకు అవసరమైన అవగాహన మరియు సమాచారమును అందించుట. తద్వారా వారు తమ పాత్రను సమర్ధవంతముగా నిర్వహించి తమ ఎఫ్.పి.ఓను సభ్యులకు ప్రయోజనము కలిగించే పటిష్టమైన సంస్థగా తీర్చిదిద్దగలరు.

## ఈ పుస్తకం ఎవరి కొరకు ?

ఈ పుస్తకము రైతు ఉత్పత్తిదారుల సంస్థల పాలకవర్గ సభ్యుల కొరకు ఉద్దేశించబడినది. పాలకవర్గ సభ్యులు కనీసం తమ ఎఫ్.పి.ఓను నడపడంలో కనీసం ఒక సంవత్సరం అనుభవం కలిగి వుండాలి.

apmas

## లక్ష్యాలు

పాలకవర్గ సభ్యులు

- ❖ ఎఫ్.పి.ఓ. చట్టపరమైన నిబంధనల అవసరం మరియు వాటి ప్రయోజనములను అవగాహన చేసుకొనుట
- ❖ రిజిస్ట్రేషన్ చట్ట పరిధిలోని వివిధ నిబంధనల గురించి తెలిసికొనుట.
- ❖ ఎఫ్.పి.ఓలకు అవసరమైన వివిధ రకాల చట్టపరమైన లైసెన్సులు మరియు పర్మిట్ల గురించి తెలిసికొనుట.

## ఈ పుస్తకము స్వరూపం మరియు విషయములు

పై ఉద్దేశములలో తెలిపిన ప్రకారం చట్టపరమైన కట్టుబాట్ల ప్రాముఖ్యత గురించి పాలకవర్గ సభ్యులలో అవసరమైన విచక్షణను పెంపొందిచడం ద్వారా ఈ పుస్తకము ప్రారంభమగును. తదుపరి ఎఫ్.పి.ఓ.లకు అవసరమైన రిజిస్ట్రేషన్ చట్ట పరిధిలోని వివిధ నిబంధనలను మరియు వివిధ రకాల అవసరమైన లైసెన్సులు మరియు పర్మిట్స్ గురించి తెలియజేయును.

## ఏ విధముగా ఉపయోగించుకోవాలి

ఈ పుస్తకమును తమంత తాముగా నేర్చుకొనడానికి ఉపయోగించుకొనవచ్చును. లేదా నైపుణ్యం కలిగిన బయటి వ్యక్తుల సహకారంతో ఈ పుస్తకమును నేర్చుకొనవచ్చును. దీనితో బాటు ఈ పుస్తకమునకు సంబంధించిన పోస్టర్‌లను పాలకవర్గ సభ్యులు సంబంధిత స్థలములలో నేర్చుకొనడానికి ప్రదర్శించవచ్చును.

మీరు ఈ పుస్తకము ద్వారా అనేక విషయాలను నేర్చుకొని మీ ఎఫ్.పి.ఓని ప్రభావవంతముగా మరియు సమర్ధవంతముగా నడుపుకొనగలరని కోరుకుంటున్నాము.

# పదకోశం

| | |
|---|---|
| ఎఫ్.పి.ఓ | – తమ ఆర్థిక, సాంఘిక అవసరాలను తీర్చుకునే నిమిత్తం, కొంతమంది రైతులు స్వచ్ఛందంగా కలిసి ఏర్పాటు చేసుకున్న స్వతంత్ర్య ప్రతిపత్తి, స్వయం నిర్ణయాధికారముతో నడిచే ప్రైవేటు వ్యాపార సంస్థ |
| ఎఫ్.పి.సి. | – రైతు ఉత్పత్తిదారుల కంపెనీ |
| అత్యవసర సమావేశము (ఇ.జి.యం.) | – అత్యవసర విషయములు చర్చించుటకు పాలకవర్గం ఏర్పాటుచేసే మహాసభ సమావేశమే అసాధారణ / అత్యవసర మహాసభ సమావేశము. |
| సి.ఇ.ఓ | – ముఖ్య కార్యనిర్వహణ అధికారి (చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు) |
| రిటర్న్ ఫైలింగ్ | – ఎఫ్.పి.ఓ రిజిస్టరు కాబడిన చట్టమునను సరించి చేపట్టిన వ్యాపారములకు సంబంధించి వివిధ కాలాలలో దాఖలు చేయవలసిన పత్రాలు |
| శాసనాత్మక ఆడిట్ | – ఎఫ్.పి.ఓ రిజిస్టరు అయినప్పుడు, పాలకవర్గ సభ్యులు చట్ట నియమావళి ప్రకారం ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఛార్టర్డ్ అకౌంటుచే ఆమోదించబడిన చార్టర్డ్ అకౌంటెంట్‌తో ఎఫ్.పి.ఓను ఆడిట్ చేయించవలసి వుంటుంది. దీనినే శాసనాత్మక ఆడిట్ అంటారు. |
| జి.యస్.టి. | – వస్తు సేవల పన్ను |
| ఆర్థిక సంవత్సరం | – చట్టపరముగా ఎఫ్.పి.ఓ లెక్కల నిర్వహణ చట్టపరమైన బాధ్యతలకు ఆర్థిక సం॥ను 12 నెలల కాలము. అయితే సాధారణముగా 1 ఏప్రిల్ నుండి 31 మార్చి వరకు వుంటుంది. |

| | | |
|---|---|---|
| పాలకవర్గ సమావేశము | – | ఎఫ్.పి.ఓ నిర్వహణకు పరిపాలనకు సంబంధించిన ముఖ్యమైన విషయాలు చర్చించుటకు, కార్యక్రమాల అమలు తీరును సమీక్షించుటకు, ప్రణాళికలు, బడ్జెట్‌లను అనుమతించుటకు, పాలకవర్గము కనీసం నెలకు ఒకసారి సమావేశమును ఏర్పాటు చేసుకుంటారు. ఈ సమావేశమునే పాలకవర్గ సమావేశము అంటారు. |
| ప్రత్యేక ఆడిట్ | – | ప్రభుత్వము / ఇతర వ్యక్తి లేదా సంస్థ/ ఋణదాతలు మొదలగువారి అభ్యర్థనపై రిజిస్ట్రారు / లేదా సంబంధిత అధికారులచే నిర్వహించబడే ఆడిట్. |
| వార్షిక మహాసభ/ సమావేశం | – | ఎఫ్.పి.ఓ మహాసభ సభ్యులు, ఎఫ్.పి.ఓ రిజిస్టరు కాబడిన చట్టం ప్రకారము, శాసనాత్మక బాధ్యతలలో భాగముగా ఏర్పాటుచేసుకున్న సమావేశము. |
| సాధారణ రిజర్వులు | – | ఎఫ్.పి.ఓ, బైలాస్/ ఆర్టికల్స్ ఆఫ్ అసోసియేషన్ ప్రకారము వివిధ ప్రయోజనము కోసం, లాభము నుండి కొంత భాగమును కేటాయించును. వీటినే సాధారణ/ రిజర్వు నిధులు అంటారు. |
| రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్ | – | కంపెనీ చట్టం క్రింద నియమించబడిన కంపెనీ రిజిస్ట్రార్ అని అర్థము. |
| బోర్డు/ పాలకవర్గము | – | ఎఫ్.పి.ఓ యొక్క డైరెక్టర్ల బోర్డు |
| బోర్డు సభ్యులు/ పాలకవర్గ సభ్యులు | – | ఎఫ్.పి.ఓ కార్యక్రమములను నిరంతరము నడిపించడానికి మహాసభచే ఎన్నిక చేయబడిన వారిని పాలకవర్గము అంటారు. పాలకవర్గమునకు ఎన్నికైన సభ్యులను పాలకవర్గ సభ్యులు అంటారు. |
| పాన్ (PAN) | – | పర్మెనెంట్ ఎకౌంటు నెంబర్ |
| టాన్ (TAN) | – | పన్ను మినహాయింపు, వసూలు ఎకౌంటు నెంబర్ |
| పి.జి.యస్ | – | పార్టిసిపేటరీ గ్యారంటీ సిస్టం/ భాగస్వామ్య హామీ పద్ధతి |

# పూర్వ పరీక్ష

ముందు మాటలో తెలిపిన విధముగా ఈ పుస్తకము ఎఫ్.పి.ఓలలో **"చట్టపరమైన నిబంధనలు"** అనే విషయము గురించి చర్చిస్తుంది.

దిగువన చట్టపరమైన నిబంధనలపై కొన్ని ప్రాధమిక ప్రశ్నలు ఇవ్వబడినవి, వీటికి మన అంతట మనమే సమాధానం ఇవ్వగలము. దీని ఉద్దేశ్యం ఈ ప్రశ్నలపై మన ప్రస్తుత అవగాహనను అంచనా వేసుకుని తదుపరి ఎఫ్.పి.ఓలలో చట్టపరమైన నిబంధనల గురించి మరింత నేర్చుకొనవచ్చును.

1. ఎఫ్.పి.ఓ. చట్టపరమైన నిబంధనలను అవలంబించవలసిన అవసరం ఏమిటి?

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

2. ఎఫ్.పి.ఓ.లు కలిగి వుండవలసిన వివిధ లైసెన్సులు/ పర్మిట్లు ఏమిటి?

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

1

# ఎఫ్.పి.ఓకు చట్టపరమైన నిబంధనలు - అవసరం మరియు ప్రయోజనం

## ఉద్దేశ్యం



**పాలకవర్గ సభ్యులు చట్టపరమైన నిబంధనలు అవసరము మరియు ప్రయోజనమును తెలుసుకుంటారు**

## విషయాంశాలు

1. చట్టపరమైన నిబంధనల అవసరం
2. చట్టపరమైన నిబంధనల వలన ప్రయోజనం

**పరిచయం**

ఇంతకముందు పుస్తకంలో మనం ఎఫ్.పి.ఓలో పరిపాలన గురించి చర్చించాము. అందులో మన పాలకవర్గం బాధ్యతలలో చట్టపరమైన బాధ్యతలు ఒక ముఖ్యమైన భాగం అని గుర్తించాము. చట్టం మరియు బైలాస్ లేదా ఆర్టికల్స్ ఆఫ్ అసోసియేషన్‌కు లోబడి, ఎఫ్.పి.ఓ కార్యక్రమములను పాలకవర్గం నిర్వహించడం వలన ఇతరుల జోక్యానికి వీలుండదు. ఎప్పుడు అయితే పాలకవర్గము తమ చట్టపరమైన బాధ్యతలు నిర్వహించదో ఆయా సందర్భాలలో సభ్యులు మరియు రిజిస్ట్రారు, ఎఫ్.పి.ఓ విషయాల్లో జోక్యం చేసుకోవటానికి అవకాశము వుంది.

ఇప్పుడు మనము పాలకవర్గ సభ్యులు అమలు చేయవలసిన చట్టపరమైన నిబంధనల గురించి వివరములు తెలుసుకుందాము.

**అభ్యాసం:** దిగువన ఇవ్వబడిన రెండు వేరు వేరు రైతు ఉత్పత్తిదారుల కంపెనీల (ఎఫ్.పి.సి) పని తీరును చూద్దాము. వీటిని పరిశీలించి రెండు కంపెనీలలోని పరిణామములను గురించి చర్చిద్దాము.

**ఆదర్శ ఎఫ్.పి.సి**

ఈ రైతు ఉత్పత్తిదారుల కంపెని (ఎఫ్.పి.సి.) లో వార్షిక మహాసభ సమావేశం (ఎ.జి.యం) ప్రతి సంవత్సరం జరుపబడును. ఇతర వ్యవహారములతో బాటు పాలకవర్గములో ఏర్పడిన ఖాళీలకు ప్రతినిధులను ఎన్నుకుంటారు. ఆర్టికల్స్‌లో అవసరమైన సవరణలకు మరియు దీర్ఘకాలిక ప్రణాళిక ఆమోదం కొరకు అత్యవసర మహాసభ సమావేశం (ఇ.జి.యం) కూడా ఏర్పాటు చేసినారు.

ప్రతి నెలా క్రమం తప్పకుండా 5వ తేదిన పాలకవర్గ సమావేశము నిర్వహించుకుంటారు. పాలకవర్గం సి.ఇ.ఓ.ను నియమించినది. ఆర్థిక సంవత్సరం ముగిసిన తరువాత ఆడిట్ జరుపబడుతుంది. వార్షిక రిటర్న్స్, జి.ఎస్.టి.రిటర్న్స్ ఫైలింగ్ మరియు అన్ని చట్టపరమైన నిబంధనలు సకాలములో నిర్వహిస్తున్నారు.

**ప్రతిభ ఎఫ్.పి.సి**

ఈ రైతు ఉత్పత్తిదారుల కంపెనీలో పాలకవర్గ సమావేశములు జరుగుతున్నాయి, కాని క్రమబద్ధముగా కాదు. గత సంవత్సరం వార్షిక మహాసభ (ఎ.జి.యం) జరిగినప్పటికీ, రిజిస్ట్రార్ అఫ్ కంపెనీస్‌కు వార్షిక రిటర్న్స్ ఫైల్ చేయడం మర్చిపోయారు. శాసనాత్మకమైన ఆడిట్ కూడా మహాసభకు ముందు హడావిడిగా చేయబడినది. చట్టపరమైన రిజిస్టర్లు సక్రమముగా పూర్తిచేయబడలేదు. మూడు నెలల కాలములో ఎటువంటి వ్యాపార కార్యక్రమములు చేయబడనందున జి.ఎస్.టి రిటర్న్ ఫైల్ చేయవలసిన అవసరం లేదని పాలకవర్గము భావించారు.

పై రెండు ఎఫ్.పి.సి లను పరిశీలించిన తరువాత ఆదర్శ ఎఫ్.పి.సి చట్టపరమైన నిబంధనలను సక్రమముగా నిర్వహిస్తున్నది అని అర్థమవుతుంది. కనుక ఆదర్శ ఎఫ్.పి.సికు చట్టపరముగా కాని, వ్యవహారపరముగా కాని ఏ విధమైన ఇబ్బందులు వుండవు. అంతేకాక సభ్యుల విశ్వాసాన్ని ఈ ఎఫ్.పి.సి పొందుతుంది. అయితే ప్రతిభ ఎఫ్.పి.సి కూడా కొన్ని చట్టపరమైన నిబంధనలు పాటిస్తున్నప్పటికీ, సకాలములో చట్టపరమైన భాద్యతలను నిర్వహించకపోవటము వలన వ్యవహార పరముగాకాని, చట్టపరముగా కాని ఇబ్బందులను ఎదుర్కొనవలసి వస్తుంది. ఫలితముగా ఈ ఎఫ్.పి.సి తన ఉనికిని పోగొట్టుకొనే ప్రమాదము వుంది.

"ఎఫ్.పి.ఓ - పరిచయం మరియు ఆవశ్యకత" పుస్తకములో చర్చించిన విధంగా ఎఫ్.పి.ఓలు రిజిస్టర్ అవబడిన సంస్థలు అంటే మన దేశంలో ఎఫ్.పి.ఓలు చట్టముచే నియంత్రిచబడుచున్నవి. రిజిస్టర్ చేయబడిన చట్టముతోనే కాకుండా ఎఫ్.పి.ఓ చేపట్టిన కార్యక్రమములకు సంబంధించిన ఇతర అన్ని చట్టములు కూడా వర్తిస్తాయి.

కాబట్టి ఎఫ్.పి.ఓలు తప్పనిసరిగా చట్టపరమైన నిబంధనలు పాటించే సంస్థలై వుండాలి. ఈ విధముగా పాటించేలా చూడటం పాలకవర్గ సభ్యులుగా మన ప్రధమ బాధ్యత.

**చట్ట నిబంధనలు పాటించటము వలన ప్రయోజనములు**

- ఏవైనా న్యాయపరమైన వివాదములకు సంరక్షణ–ఉదాహరణకు నిల్వలపై విజిలెన్స్ దాడి, పోటిదారులతో న్యాయపరమైన కేసు, కొనుగోలుదారు డబ్బు చెల్లించకపోవుట మొదలైనవి.
- ఎఫ్.పి.ఓలు పటిష్టమైన సంస్థలుగా రూపొందుటకు అవసరమైన పద్ధతుల అభివృద్ధికి అవకాశము–అంటే పుస్తక నిర్వహణ, పరిపాలన మరియు పర్యవేక్షణ
- ఆర్థిక పట్టికలు, న్యాయపరమైన నివేదికలు, పూచీకత్తులను సమర్పించుటము, ఎఫ్.పి.ఓలకు ఆర్థికవనరుల సేకరణకు సులభము అవుతుంది.
- కొనుగోలుదారుని ద్వారా ఉత్పత్తి మార్కెటింగ్ వంటి కార్యక్రమములకు ఒప్పందములు కుదుర్చుకొని, వ్యవహారములు చేయుటకు సాధ్యమవుతుంది.
- ఎఫ్.పి.ఓలలో పారదర్శకత మరియు జవాబుదారీతనమును పెంపొందించుటకు దోహదపడును.

చట్టపరమైన నిబంధనలు, ఆవశ్యకత మరియు వాటి ప్రయోజనములను మనము తెలుసుకున్నాము. ఇప్పుడు ఎఫ్.పి.ఓ పాటించవలసిన చట్టపరమైన నిబంధనలు ఏమిటో చూద్దాము.

## 2

# ఎఫ్.పి.ఓ నమోదు చట్టపరిధిలో నిబంధనలు

### ఉద్దేశ్యం



**ఎఫ్.పి.ఓ రిజిస్ట్రేషన్ చేయబడిన చట్టముకు లోబడి నిర్వర్తించవలసిన చట్టపరమైన బాధ్యతల గురించి పాలకవర్గము అవగాహన కలిగివుండుట**

### విషయాంశాలు


1. ఉత్పత్తిదారుల కంపెనీ చట్టపరమైన బాధ్యతలు

### రిజిస్ట్రేషన్ కాబడిన చట్టపరిధిలో చట్టపరమైన నిబంధనలు



ఇప్పుడు మనము  కంపెనీల చట్టం 2013 క్రింద నమోదు అయిన ఉత్పత్తిదారుల కంపెనీ నిర్వహించవలసిన చట్టపరమైన నిబంధనలు గురించి చూద్దాము. ఈ చట్టపరమైన నిబంధనలను నిర్దిష్ట సమయములో పాటించవలెను, లేనిచో జరిమానాలు చెల్లించవలసి వస్తుంది.



## పట్టిక 1: ఉత్పత్తిదారుల కంపెనీలకు చట్టపరమైన నిబంధనల క్యాలెండర్

| # | నిబంధనలు | వివరములు | ఏప్రిల్ | మే | జూన్ | జులై | ఆగస్టు | సెప్టెంబర్ | అక్టోబర్ | నవంబర్ | డిసెంబర్ | జనవరి | ఫిబ్రవరి | మార్చి |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | పాలకవర్గ సమావేశం  | సంవత్సరంలో కనీసం 4 సార్లు (మూడునెలలకు ఒకసారి) | | | | | | | | | | | | |
| 2 | శాసనాత్మక ఆడిట్  | ప్రతీ ఆర్థిక సంవత్సరంనకు ఒకసారి | | | | | | | | | | | | |
| 3 | ప్రత్యేక ఆడిట్  | రిజిస్ట్రార్ కోరినపుడు | | | | | | | | | | | | |
| 4 | వార్షిక మహాసభసమావేశం (ఏ.జి.యం)  | సంవత్సరమునకు ఒకసారి ఆర్థిక సంవత్సరం ముగిసిన తరువాత | | | | | | | | | | | | |

apmas

| # | నిబంధనలు | వివరములు | ఏప్రిల్ | మే | జూన్ | జూలై | ఆగస్టు | సెప్టెంబర్ | అక్టోబర్ | నవంబర్ | డిసెంబర్ | జనవరి | ఫిబ్రవరి | మార్చి |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 5 | పాలకవర్గ సభ్యుల ఎన్నిక  | ప్రతి సంవత్సరం $^{1}/_{3}$ వంతుమంది ప్రతినిధులు మారాలి | | | | | | | | | | | | |
| 6 | కంపెనీ రిజిస్ట్రారు వారికి వార్షిక రిటర్న్లు దాఖలు  | వార్షిక మహాసభ ముగిసిన 30 రోజులలోగా | | | | | | | | | | | | |
| 7 | సాధారణ రిజర్వు నిధి ఏర్పాటు  | సంవత్సరమునకు ఒకసారి (ఆర్థిక సంవత్సరము ముగిసిన తరువాత) | | | | | | | | | | | | |
| 8 | ఆడిటర్ నియామకం  | మహాసభచే నియామకం | | | | | | | | | | | | |

| # | నిబంధనలు | వివరములు | ఏప్రిల్ | మే | జూన్ | జులై | ఆగస్టు | సెప్టెంబర్ | అక్టోబర్ | నవంబర్ | డిసెంబర్ | జనవరి | ఫిబ్రవరి | మార్చి |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 9 | జిఎస్టి రిటర్న్లు ధాఖలు  | 12 సార్లు (ప్రతి నెల ఒకసారి) | | | | | | | | | | | | |
| 10 | అసాధారణ సమావేశం (ఇ.జి.యం)  | ఎప్పుడు అవసరమైతే అప్పుడు | | | | | | | | | | | | |
| 11 | చట్టపరమైన రిజిస్టర్ల నిర్వహణ  | ఎల్లప్పుడూ | | | | | | | | | | | | |

**అభ్యాసం:** పైన పేర్కొన్న ప్రకారం మన ఎఫ్.పి.ఓ. సమయము ప్రకారం చట్టపరమైన అన్ని నిబంధనలను పాటించుచున్నదా, లేనట్లయితే అన్నీ పాటించడానికి తీసుకొనే చర్యలు ఏమిటి.

## అతిక్రమణలు మరియు పరిహారములు

ఎఫ్.పి.సిలు చేసే వివిధ అతిక్రమణలకు కంపెనీల చట్టములో వివిధ పరిహారములు తెలియజేయబడినవి.

**పట్టిక 2: అతిక్రమణలు మరియు పరిహారములు**

| క్ర. సం. | అతిక్రమణ | పరిహారము |
|---|---|---|
| 1 | ఉత్పత్తిదారుల కంపెనీ తరహా వ్యాపారమునకు పోటిగా ఎవరేని సభ్యులు అదే తరహా వ్యాపారం ప్రారంభించినచో | సభ్యులుగా కొనసాగుటకు అనర్హతలు, ఆర్టికల్స్ ప్రకారం తొలగించబడును |
| 2 | కంపెనీల చట్టం లేదా ఏదేని చట్ట నిబంధనలకు వ్యతిరేకముగా ఏ పాలకవర్గ సభ్యులు/ డైరెక్టర్ అయినా ఓటు వేసిన, ఆమోదించిన లేదా ప్రవర్తించిన | పాలకవర్గ సభ్యులు/డైరెక్టర్ చేసిన ఓటింగ్ లేదా చర్యలవలన కలిగిన నష్టమును లేదా లాభమును భర్తీ చేయవలెను |
| 3 | సభ్యులకు గాని, సంబంధిత అధికారికి గాని కంపెనీ సమాచారం అందజేయనిచో | గడచిన సంవత్సరంలోని కంపెనీ టర్నోవర్పై 5% వరకు జరిమానా చెల్లించాలి |
| 4 | ఉత్పత్తిదారుల కంపెనీకి సంబంధించిన పుస్తకములు, డాక్యుమెంట్స్ మరియు ఆస్తులు అప్పగించడములో విఫలమైతే | రూ.లక్ష జరిమానా మరియు అదనముగా బాకీదారుగా కొనసాగే ప్రతి రోజుకు రూ॥ 10,000లు అదనముగా చెల్లించవలెను |
| 5 | వార్షిక మహాసభ లేదా సాధారణ సమావేశములు నిర్వహించనిచో | రూ.లక్ష జరిమానా మరియు అదనముగా బాకీదారుగా కొనసాగే ప్రతిరోజుకు రూ॥ 10,000 లు అదనముగా చెల్లించవలెను |
| 6 | ఉత్పత్తిదారుల కంపెనీ ప్రారంభించిన సంవత్సరం లోగా వ్యాపారమును ప్రారంభించనిచో | రిజిస్ట్రార్ అఫ్ కంపెనీస్ విచారణ చేసిన తరువాత, పాలకవర్గమునకు చెప్పుకొనడానికి తగినంత సమయం ఇచ్చిన తరువాత కంపెనీ పేరును తొలగించబడును |

| క్ర. సం. | అతిక్రమణ | పరిహారము |
|---|---|---|
| 7 | ఉత్పత్తిదారుల కంపెనీ సభ్యులతో వ్యాపార వ్యవహారములు జరపనట్లయితే | రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్ విచారణ చేసిన తరువాత, పాలకవర్గమునకు చెప్పుకొనడానికి తగినంత సమయం ఇచ్చిన తరువాత కంపెనీ పేరును తొలగించును |
| 8 | ఉత్పత్తిదారుల కంపెనీ చట్టములో పేర్కొన్న ఉద్దేశ్యముల సాధనకు కృషి చేయనిచో | రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్ విచారణ చేసిన తరువాత, పాలకవర్గమునకు చెప్పుకొనడానికి తగినంత సమయం ఇచ్చిన తరువాత కంపెనీ పేరును తొలగించును |
| 9 | ఉత్పత్తిదారుల కంపెనీ ఏదైనా పరస్పర సహాయక సూత్రములను పాటించనిచో | రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్ విచారణ చేసిన తరువాత, పాలకవర్గమునకు చెప్పుకొనడానికి తగినంత సమయం ఇచ్చిన తరువాత కంపెనీ పేరును తొలగించును |

కంపెనీ చట్టములో నియమాలు సమయానుసారం మారుతూ ఉంటాయి. కనుక మన పాలకవర్గం రిజిస్టర్డ్ అయిన కంపెనీ సెక్రటరీ సేవలను పొందుతూ, చట్టపరమైన అన్ని నియమ, నిబంధనలను పాటిస్తూ ఉండాలి.

# 3

# ఎఫ్.పి.ఓలకు కావలసిన లైసెన్సులు మరియు పర్మిట్లు

## ఉద్దేశ్యం



**ఎఫ్.పి.ఓలకు అవసరమైన వివిధ లైసెన్సులు మరియు పర్మిట్లు గురించి పాలకవర్గ సభ్యులు తెలుసుకుంటారు.**

### విషయాంశాలు


1 ఎఫ్.పి.ఓకు కావలసిన లైసెన్సులు మరియు పర్మిట్లు

2 ఎఫ్.పి.ఓలలో నిర్వహించవలసిన శాసనపరమైన రిజిస్టర్స్

**చట్టపరమైన లైసెన్సులు మరియు పర్మిట్లు**

ఎఫ్.పి.ఓ రిజిస్టర్ అయిన చట్టములో పేర్కొన్న వివిధ నిబంధనలతో పాటు, ఎఫ్.పి.ఓ తన వ్యాపారం నిర్వహించడానికి అవసరమైన లైసెన్సులు మరియు పర్మిట్లు కలిగి వుండవలెను. దిగువ పట్టికలో ఎఫ్.పి.ఓలకు అవసరమయ్యే వివిధ లైసెన్సులు మరియు పర్మిట్ల గురించి వివరించడమైనది.

**పట్టిక 3 : ఎఫ్.పి.ఓలకు కావలసిన లైసెన్సులు మరియు పర్మిట్లు**

| # వ్యాపారం / కార్యక్రమము | అవసరమైన లైసెన్స్ / పర్మిట్ | జారీ చేసేవారు |
|---|---|---|
| **పంట ఉత్పత్తి అవసరముల సరఫరా**   | | |
| విత్తనం | విత్తన ఉత్పత్తి మరియు అమ్మకం లైసెన్స్; విత్తన ధృవీకరణ సర్టిఫికెట్ | వ్యవసాయ విభాగం, రాష్ట్ర విత్తన ధృవీకరణ సంస్థ |
| ఎరువులు, పురుగు మందులు | ఎరువులు, పురుగు మందులు డీలర్‌షిప్ | వ్యవసాయ విభాగం; |
| దుకాణము | దుకాణములు మరియు సముదాయముల లైసెన్స్ | దుకాణములు మరియు సదుపాయముల చట్టం, కార్మిక విభాగం |
| **కొనుగోలు, నిల్వ మరియు అమ్మకం**  | | |
| కొనుగోలు | వ్యవసాయ ఉత్పత్తుల మార్కెట్ కమిటీ లైసెన్స్ | వ్యవసాయ మార్కెట్ యార్డు, వ్యవసాయ మార్కెటింగ్ విభాగం |
| నాణ్యత | వ్యవసాయ మార్కెటింగ్ (అగ్‌మార్క్) ధృవీకరణ | డైరెక్టరేట్ అఫ్ మార్కెటింగ్ & తనిఖీ, వ్యవసాయ మరియు రైతు సంక్షేమ మంత్రిత్వశాఖ, భారత ప్రభుత్వం |



apmas

| # వ్యాపారం / కార్యక్రమము | అవసరమైన లైసెన్స్ / పర్మిట్ | జారీ చేసేవారు |
|---|---|---|
| నిల్వ | గోదాముల అనుమతులు;<br>ఆహార ధాన్యముల లైసెన్స్ | వేర్ హౌసింగ్ అభివృద్ధి & నియంత్రణ అధారిటి, రాష్ట్ర వేర్‌హౌసింగ్ కార్పొరేషన్, పౌరసరఫరాల కార్పొరేషన్ |
| అమ్మకం | తూనికలు & కొలతలు | పౌర సరఫరాల కార్పొరేషన్, లీగల్ మెట్రాలజీ డిపార్ట్‌మెంట్ |
| సంసాధన (ప్రాసెసింగ్)<br><br>శుద్ధి చేసిన ఆహారం | ఆహార భద్రత & స్టాండర్డ్ అధారిటీ ఆఫ్ ఇండియా (FSSAI) సర్టిఫికేషన్ | ఆరోగ్య & కుటుంబ సంక్షేమ మంత్రిత్వశాఖ, భారత ప్రభుత్వం |
| పరిశ్రమ, ఫ్యాక్టరీ, సూక్ష్మ, చిన్న మధ్యతరహా ఎంటర్ ప్రైజెస్ (MSME) | కాలుష్య నియంత్రణ, ఫ్యాక్టరీ లైసెన్స్, MSME సర్టిఫికేట్ | పరిశ్రమల విభాగం (జిల్లా మేనేజర్, జిల్లా పరిశ్రమల సెంటర్), కాలుష్య నియంత్రణ |
| | నీటి అనుమతి | గ్రామ పంచాయితీ & మునిసిపాలిటి |
| | విద్యుత్ | విద్యుత్ విభాగం |
| | అగ్నిమాపక కేంద్రం అనుమతి | అగ్నిమాపక కేంద్రం |

| # వ్యాపారం/ కార్యక్రమము | అవసరమైన లైసెన్స్ / పర్మిట్ | జారీ చేసేవారు |
|---|---|---|
| **వ్యాపారం / సేవలు**<br> | | |
| వస్తువులపై పన్ను/ సేవల వినియోగం | వస్తు, సేవల పన్ను (జి.ఎస్.టి) | సెంట్రల్ బోర్డు ఆఫ్ పరోక్ష పన్నులు & కస్టమ్స్, ఆర్థిక మంత్రిత్వశాఖ, భారత ప్రభుత్వం |
| ఆదాయపు పన్ను | శాశ్వత ఖాతా నంబర్ (పాన్), పన్ను మినహాయింపు & వసూలు ఎకౌంటు నెంబర్ (టాన్) | ఆదాయపు పన్ను శాఖ |
| **ఉత్పత్తి**<br> | | |
| సేంద్రీయ ఉత్పత్తులు | భాగస్వామ్య గ్యారంటీ పద్ధతి, (పి.జి.ఎస్.) | వ్యవసాయ మరియు రైతు సంక్షేమ మంత్రిత్వశాఖ (భారత ప్రభుత్వం)చే ధృవీకరింపబడిన సంస్థలు |

# లైసెన్సుల నమూనాలు, జారీ చేసే సంస్థలు

## 1.విత్తన ధృవీకరణ లైసెన్సు




## 2. సేంద్రియ సర్టిఫికేషన్

PGS-INDIA ORGANIC

## 3. చిన్న, మధ్య తరహా పరిశ్రమలు

MICRO, SMALL & MEDIUM ENTERPRISES
सूक्ष्म, लघु एवं मध्यम उद्यम

## 4. గోదాము ఆథారిటీ

WDRA
Warehousing Development & Regulatory Authority

## 5. ఆహార ఉత్పత్తుల నాణ్యత

fssai
FOOD SAFETY AND STANDARDS AUTHORITY OF INDIA
*Inspiring Trust, Assuring Safe & Nutritious Food*
Ministry of Health and Family Welfare, Government of India

## 6. వ్యవసాయ ఉత్పత్తుల నాణ్యత

भारत सरकार
AGMARK एगमार्क
GOVERNMENT OF INDIA

## 7. వస్తు, సేవా పన్ను (జి.ఎస్.టి)




## 8. ఎఫ్.పి.ఓ పాన్‌కార్డు




## 9. ఎఫ్.పి.ఓ ఎరువుల లైసెన్సు

FORM A-2
ACKNOWLEDGEMENT
(See clause 8(3))

NEW

Authorization Letter Number : CTR/36/ADA/FR/2018/23839
Date of issue : 28/12/2018
Valid up to : 27/12/2021

1. Received from M/s. RAMASAMUDRAM MANDAL AGRICULTURAL PRODUCERS MUTUALLY AIDED CO-OPERATIVE FEDERATION LTD., RAMASAMUDRAM(V), RAMASAMUDRAM(M), PUNGANUR(DIV), CHITTOOR (DISTRICT).a complete memorandum of intimation along with Form "O", fee of Rs.2500/- by challan bearing No(s).21022853442018, Dt(s):14/08/2018.

2. This acknowledgement shall be deemed to be the letter of authorization entitling the applicant to carry on the business as applied for a period of 3 years from the date of issue of this Memo of acknowledgement unless suspended or revoked by the competent authority.

Date : 28/12/2018
Place : Punganur

Signature of Notified Authority

apmas

**LETTER OF AUTHORIZATION TO CARRY ON THE BUSINESS OF SELLING OF FERTILIZERS AS A RETAIL DEALER IN GOVERNMENT OF ANDHRA PRADESH**

M/s.RAMASAMUDRAM MANDAL AGRICULTURAL PRODUCERS MUTUALLY AIDED CO-OPERATIVE FEDERATION LTD., RAMASAMUDRAM(V), RAMASAMUDRAM(M), PUNGANUR(DIV), CHITTOOR(DISTRICT), is here by granted letter of authorization to carry on the business of selling fertilizers/bio fertilizers/Organic fertilizers in retail at the place specified below in the state of Andhra Pradesh subject to the terms and conditions specified below and to the provision of the Fertilizer (Control) Order,1985.

DESCRIPTION OF THE PLACE AND TYPE OF BUSINESS

| Place of business and personal responsible | Location of sale depot | Location of Godowns attached to sale depot | Type of Fertilizers | Source of Supply |
|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 |
| M/s.RAMASAMUDRAM MANDAL AGRICULTURAL PRODUCERS MUTUALLY AIDED CO-OPERATIVE FEDERATION LTD., 6-57, Bajaar Street, Ramasamudram, Ramasamudram, Punganur, Chittoor.<br><br>Person Responsible List Enclosed | 6-57, Bajaar Street, Ramasamudram, Ramasamudram, Punganur, Chittoor.<br><br>(Godown also included) | Nil | List Enclosed | List Enclosed |

Seal :

Date : 28/12/2018

Place : Punganur

Signature of Notified Authority

# ఎఫ్.పి.ఓ వస్తు, సేవా పన్ను (జి.ఎస్.టి) రిజిస్ట్రేషన్ సర్టిఫికేషన్

सत्यमेव जयते

**Government of India**

**Form GST REG-06**

*[See Rule 10(1)]*

**Registration Certificate**

**Registration Number : 37AAALR1612H1Z7**

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1. | **Legal Name** | RMS MANDAL AGRICULTURE PRODUCERS MUTUALLY | | | |
| 2. | **Trade Name, if any** | RMS MANDAL AGRICULTURE PRODUCERS MUTUALLY | | | |
| 3. | **Constitution of Business** | Local Authority | | | |
| 4. | **Address of Principal Place of Business** | 6-57, BAJAR STREET, RAMASAMUDRAM, Chittoor, Andhra Pradesh, 517325 | | | |
| 5. | **Date of Liability** | | | | |
| 6. | **Period of Validity** | From | 26/07/2018 | To | NA |
| 7. | **Type of Registration** | Regular | | | |
| 8. | **Particulars of Approving Authority** | | | | |

| | |
|---|---|
| Signature | Validity unknown<br>Digitally signed by DS GOODS AND SERVICES TAX NETWORK 1<br>Date: 2018.07.2... 19:34 IST |
| Name | |
| Designation | |
| Jurisdictional Office | |
| 9. Date of issue of Certificate | 26/07/2018 |

Note: The registration certificate is required to be prominently displayed at all places of business in the State.

apmas

**అభ్యాసం:** మన ఎఫ్.పి.ఓకు అవసరమైన వివిధ లైసెన్సులు/పర్మిట్లు అంచనా వేద్దాము.


| క్ర. సం. | వ్యాపారము పర్మిట్ | కావలసిన లైసెన్స్, | పొందినది / లేదు | లైసెన్స్ వాడుకలో వున్నది / రెన్యూ చేయబడినది (అవును / కాదు) |
|---|---|---|---|---|
| | | | | |
| | | | | |
| | | | | |

## చట్టపరమైన రిజిస్టర్స్

కంపెనీల చట్టం 2013 ప్రకారం ప్రతి ఉత్పత్తిదారుల కంపెనీ దిగువ పేర్కొన్న చట్టపరమైన రిజిస్టర్స్ నిర్వహించవలెను.

**ఉత్పత్తిదారుల కంపెనీ నిర్వహించవలసిన చట్టపరమైన రిజిస్టర్స్**

- ఛార్జీల రిజిష్టర్ (ఛార్జ్స్ రిజిస్టర్)
- సభ్యుల రిజిస్టర్
- డైరెక్టర్స్ మరియు వారి షేర్ల రిజిస్టర్
- వార్షిక రిటర్న్స్ ప్రతులు
- బోర్డు మీటింగ్ మినిట్స్ పుస్తకము & బోర్డు కమిటీ మీటింగ్ పుస్తకము
- మహాసభ సమావేశం మినిట్స్ పుస్తకము
- ప్రకటించి, ఇంకనూ చెల్లించని డివిడెండ్ పుస్తకము
- సక్రమమైన అకౌంట్ పుస్తకములు
- కంపెనీ చేసిన ఋణములు మరియు పెట్టుబడుల రిజిస్టర్
- రెన్యూడ్ మరియు నకలు షేర్ సర్టిఫికెట్స్ రిజిస్టర్



# ముగింపు పరీక్ష

ఈ పుస్తకము ప్రారంభములో మనం పూర్వ పరీక్ష పత్రంలో ఎఫ్.పి.ఓ.లో చట్ట పరమైన నిబంధనలకు సంబంధించిన కొన్ని ప్రాధమిక ప్రశ్నలకు సమాధానం తెలియజేశాము.

ఇప్పుడు మనం ఈ పుస్తకమును పూర్తిగా అర్థం చేసుకున్నాము, కనుక ఈ పుస్తకములో మనం అదనముగా అవగాహన చేసుకున్న జ్ఞానమును అంచనా వేసుకోవడానికి తుది పరీక్ష పత్రం ఇవ్వడం జరిగినది.

ఈ పుస్తకములో మనం నేర్చుకున్న దాని నుండి మరి కొన్ని ప్రశ్నలకు సమాధానం చెప్పటానికి ప్రయత్నించుదాము.

1. ఎఫ్.పి.ఓ. నిర్వహించే వ్యాపారములకు అవసరమైన తప్పనిసరి లైసెన్సులు/పర్మిట్లు ఏమిటి?

   ..........................................................................................

   ..........................................................................................

   ..........................................................................................

2. ఎఫ్.పి.ఓల చట్ట పరమైన నిబంధనలు పాటించనిచో ఎదురయ్యే పరిణామములు ఏమిటి?

   ..........................................................................................

   ..........................................................................................

   ..........................................................................................

3. ఉత్పత్తిదారుల కంపెనీ వ్యవహారములలో చట్టపరమైన సమస్యలు ఎదురవడానికి అవకాశమున్న వివిధ అతిక్రమణలు ఏమిటి?

   ..........................................................................................

   ..........................................................................................

   ..........................................................................................

## ఎఫ్.పి.ఓలో చట్టపరమైన నిబంధనలు

ఈ పుస్తకము నుంచి మీరు నేర్చుకున్న విషయాలతో మీ ఎఫ్.పి.ఓలో చేపట్టదలచిన చర్యలు ఏమిటి?

................................................................................................

................................................................................................

................................................................................................

................................................................................................

................................................................................................

................................................................................................

................................................................................................

................................................................................................

................................................................................................

................................................................................................

................................................................................................

................................................................................................

................................................................................................

................................................................................................

................................................................................................

# నోట్సు

# నోట్సు



స్వయం సహాయం




స్వయం బాధ్యత



ప్రజాస్వామ్య పద్ధతి

# సహకార విలువలు




న్యాయమైన పద్ధతి



సమానత్వం




సంఘీభావం




## ఏపిమాస్

ఏపిమాస్ జాతీయ స్థాయిలో పటిష్టమైన సహకార విలువలు, సహకార సూత్రాలు, స్వయం సహాయం, స్వయం ప్రతిపత్తి, పరస్పర ప్రయోజనమే లక్ష్యంగా ఏర్పాటు చేసుకున్న స్వయం సహాయక సంఘాలు, సహకార సంఘాలు, రైతు ఉత్పత్తిదారుల సంస్థలు మరియు ఇతర స్వయం సహాయక సంస్థలను బలోపేతం చేస్తూ, పూర్తిగా సభ్యుల ఆధీనంలో, సభ్యుల యాజమాన్యంతో, సభ్యుల నియంత్రణలో పనిచేసే రీతిలో వాటిని తీర్చిదిద్దడం పైన పనిచేస్తూ, వాటి సాధికారతకు కృషి చేస్తున్న స్వచ్ఛంద సంస్థ.





## సుధర్మ-రైతు ఉత్పత్తిదారుల సంస్థలలో చట్టపరమైన నిబంధనలు

**ఏపిమాస్ ఏర్పాటుచేసిన ఎఫ్.పి.ఓ. ఇంక్యుబేషన్ సెంటర్** రైతు ఉత్పత్తిదారుల సంస్థ (ఎఫ్.పి.ఓ.) ల ఏర్పాటుతో పాటు, వాటిని సమర్థవంతమైన, సుస్థిరమైన రీతిలో వ్యాపార సంస్థలుగా తీర్చిదిద్దడం కోసం అవసరమైన సేవలన్నింటిని ఒకేచోట అందించే కేంద్రం. వివిధ ఎఫ్.పి.ఓ.లు, వాటిని ప్రోత్సహించే సంస్థల భాగస్వామ్యంతో ఈ సేవలు అందిస్తుంది. ప్రణాళికల రూపకల్పన, చట్టబద్ధ నియమాలను పాటించుట, సంస్థాగత నిర్వహణ, పరిపాలన, యాజమాన్యం, సంస్థల సామర్థ్యముల పెంపుదల మొదలగు సంస్థాగత సేవలు అందిస్తుంది. అదేక్రమంలో, ఎఫ్.పి.ఓ.ల వ్యాపారవకాశాల వృద్ధికి కావాలసిన ఆర్థికపరమైన అనుసంధానములు, మార్కెటింగ్ మద్దతు మరియు సాంకేతిక సాయం వంటి సేవలను కూడా అందిస్తుంది.

సహకరించినవారు

DGRV

ప్రచురణకర్త

apmas